DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, అక్టోబర్ 07, 2025

# స్థానిక సంస్థల ఎన్నికల్లో
# కాంగ్రెస్ సత్తా చాటాలి

- పొదెం వీరయ్య , ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- భద్రాచలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



భద్రాచలం, (డీడీ 9 వార్త):సోమవారం భద్రాచలం లోని రెడ్డి సత్రం ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందుకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

8లో



# బరితెగిస్తున్న ఆంధ్రా మాఫియా

## అవినీతి అధికారుల అండతో రెచ్చిపోతోంది

- మంగపేట కేంద్రంగా ఇసుక దందా
- గోదావరిపై ఇసుక మాఫియా పెత్తనం
- ఇసుక అక్రమ రవాణాకు మంత్రుల అండ
- అక్రమ తవ్వకాలకు ఓ మంత్రి కొడుకు భరోసా
- మాఫియా చెప్పు చేతల్లో ములుగు జిల్లా
- పాలనాధికారి వైఫల్యంతో పెట్రేగుతున్న అక్రమార్కులు
- మామూళ్ల మత్తులో అవినీతి ముఠా

2లో

అవినీతి పాలనకు కేరాఫ్ అడ్రస్ గా ములుగు జిల్లా నిలుస్తోంది ఇక్కడ పాలనాధికారి పనితీరులో నెలకొని ఉన్న లోపాయికారి అనైతిక వ్యవహారాల కారణంగా జిల్లాలో అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఇసుక మాఫియా ఆడించినట్లుగా ఆడుతున్న జిల్లా అధికారుల తీరుతో గోదావరి నదిపై ఆంధ్ర మాఫియా పెత్తనం సాగిస్తుంది ఇసుక తవ్వకాల విషయంలో నిబంధనలకు పాత్ర వేసి ఆంద్రా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగానే అంతా సాగిపోతున్నా అడిగే వారే ఉండరు ఇసుక తవ్వకాలు మొదలుకొని రవాణా వరకు సాగే ప్రతి తంతు అవినీతికి అనుసంధానంగానే సాగిపోతుంది. ములుగు జిల్లాలో అవినీతి అధికారుల సంఖ్య ఎక్కువగానే ఉండడంతో అక్రమార్కులకు వరంగా మారింది. పైసలిస్తే పరువును సైతం ఫణంగా పెట్టే జిల్లాస్థాయి అధికారుల సిగ్గులేని తత్వంతో ములుగు జిల్లాలను మంగపేట లో ఇసుక అక్రమాలకు ఆంధ్ర మాఫియా తెగబడుతోంది



మంగపేట, డిడి 9 వార్త

# రామున్ని చూసి తరించిన ధన్యజీవి శబరి



- నేడు భద్రగిరిలో "శబరి స్మృతి యాత్ర "
- ఉత్సవానికి హాజరయ్యే గిరిజనుల కోసం ప్రత్యేక బస్సుల ఏర్పాటు

7లో





# గిరిజనుల అభివృద్ధి పట్ల సంతృప్తి

- భద్రాచలం ఐటీడీఏ పనితీరు అభినందనీయం
- ఎకనామిక్ అఫైర్స్, న్యూఢిల్లీ కేంద్ర ప్రభావరీ అధికారి సల్మాన్ ఆరోగ్యరాజ్ ఐఏఎస్

5లో

# కసాయి కొడుకు

- నవమాసాలు కని పెంచిన తల్లిదండ్రులను గెంటేసి, రోడ్డుపై పడేసిన వైనం
- మద్యం మత్తులో తల్లిదండ్రులను కొట్టి, దుర్భాషలాడిన కుమారుడు
- రాత్రంతా రోడ్డుపైనే వృద్ధ దంపతులు

7లో





# బరితెగిస్తున్న ఆంధ్రా మాఫియా

## అవినీతి అధికారుల అండతో రెచ్చిపోతోంది







- మంగపేట కేంద్రంగా ఇసుక దందా
- గోదావరిపై ఇసుక మాఫియా పెత్తనం
- ఇసుక అక్రమ రవాణాకు మంత్రుల అండ
- అక్రమ తవ్వకాలకు ఓ మంత్రి కొడుకు భరోసా
- మాఫియా చెప్పు చేతల్లో ములుగు జిల్లా
- పాలనాధికారి వైఫల్యంతో పెట్రేగుతున్న అక్రమార్కులు
- మామూళ్ల మత్తులో అవినీతి ముఠా



**డిడి 9 వార్త, మంగపేట :** అందరివారీగా పేరు తెచ్చుకున్న ఓ ఇద్దరు మంత్రులు ఆంధ్రా కాంట్రాక్టర్ల అడుగులకు మడుగు లొత్తుతూ పోతుండడంతో ములుగు జిల్లాలో ఇసుక మాఫియా బరితెగిస్తుంది. మంచోళ్ళ ముసుగులు తొలగించేసుకున్న ఆ మంత్రులు ఇసుక మాఫియాకు సలాం కొడుతూ వారి ద్వారా కోట్లల్లో ఆర్థికంగా లబ్ధి పొందుతూ అడ్డగోలుగా సాగుతున్న ఇసుక అక్రమాలకు వంత పాడుతూ వస్తున్నారు. తెలంగాణలోని ఆ ఇద్దరూ మంత్రులు కాక మునుపు మంచోళ్ళుగా చలామణి అయ్యారు. మంత్రి పదవులు ఎప్పుడైతే వచ్చాయో ముంచేటోళ్లతో చేతులు కలిపి జిల్లాలో మాఫియా పోకడలకు ఊతమిస్తున్నారు.

మంత్రి పదవులను అడ్డం పెట్టుకొని మాఫియాగాళ్ళ చంకనెక్కి ఇసుక దందాకు సహకరిస్తున్న వీరి వ్యవహార శైలి తీవ్ర విమర్శల కు దారితీస్తుంది. ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో సాగుతున్న ఇసుక అక్రమ రవాణాలకు తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రులు ఆంద్రా బడబాబుల దోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి మంగపేట కేంద్రంగా సాగుతున్న ఇసుక క్వారీల నిర్వహణలో ఇసుక తవ్వకాలు మొదలుకొని డంపింగ్ వరకు అన్ని అక్రమాలే నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ దందాను అడ్డుకునే నిజాయితీపరులైన అధికారులు ములుగు జిల్లాలో ఒక్కరు కూడా లేకపోవడం విశేషం మంత్రుల పేరును వాడేసుకుంటూ ఆంద్రా దొంగలు గోదావరిని దోచేస్తున్నా, అడ్డగోలుగా వ్యవహరిస్తున్న జిల్లా పాలనాధికారి చోద్యం చూస్తున్నారు. ఇసుక మాఫియా ఇచ్చే ముడుపులకు ఆశపడి నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాను జిల్లాలోని అవినీతి యంత్రాంగం చూసి చూడనట్లుగా వదిలేస్తుంది దీంతో ఇసుక దందా అడ్డు అదుపు లేకుండా సాగిపోతుంది ఓవర్ లోడ్ తో వెళుతున్న ఇసుక లారీల కారణంగా ప్రధాన రహదారులన్నీ గోతుల మయమై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న అడిగే వారే లేకుండా పోయారు ఇసుక లారీల కారణంగా ట్రాఫిక్ సమస్యలు ప్రమాదాలు ప్రాణాలు పోవడాలు వంటి పరిస్థితులు తలెత్తుతున్న సంబంధిత అధికారులు సైతం పట్టించుకోవడం లేదు.



# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

- **సమతా ఫౌండేషన్, సమత గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల నగేష్**
- **విద్యార్థుల కు పండ్లు ,పల్లిపట్టీలు రూ వెయ్యి రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేత**

**డి డి 9 వార్త మంథని, అక్టోబర్ 6:**



విద్యార్థుల్లో మెరుగైన విద్య అందించడమే తన లక్ష్యమని సమతా ఫౌండేషన్ , సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు టీచర్ ప్రమీలనగేష్ అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం మంథని మండలంలోని ఆరెంద జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల కు పండ్లు, పల్లిపట్టీలతోపాటు వెయ్యి రూపాయల నగదును పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సువార్త చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల కోసం అదనపు తరగతులనునేటి నుండి ప్రారంభించాలని సూచించడంతో పదవ తరగతి విద్యార్థుల కోసం సాయంత్రం 4:15 నిమిషాల నుండి 5:30 వరకు ఎక్స్ట్రా క్లాసులు నిర్వహించినట్లు తెలిపారు.. పొద్దంతా క్లాసులు విని అలసిపోయిన విద్యార్థులకు రిఫ్రెష్మెంట్ (పండ్లు, పల్లిపట్టీలు) అందించడం ద్వారా విద్యార్థులకు అలసటను పోగొట్టి ఉత్సాహంగా చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి తన వంతు బాధ్యతగా విద్యార్థులకు పండ్లు , పల్లిపట్టీలు , వెయ్యి రూపాయల నగదును అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం సువార్త, సీనియర్ టీచర్ గియాసుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసింప చేసేందుకు ప్రమీల టీచర్ అందించిన సహాయానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు దక్కించుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవాణి, శ్రీలత, సిబ్బంది అమన్ పాల్గొన్నారు.

# 'యూరియాపై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం'

- **'బయ్యారంలో 13 ఎంపీటీసీలు, జెడ్పీటీసీ గెలవాలి' - ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం అక్టోబర్ 06 ( డిడి 9 వార్త )**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

సమావేశం ప్రారంభంలో, స్వర్గీయ దామోదర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందుతున్నాయని స్పష్టం చేశారు. ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్ వంటి పథకాలు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని తెలిపారు.

**యూరియా సరఫరా కేంద్రం బాధ్యత:**

ప్రతిపక్ష పార్టీలు యూరియా సరఫరా విషయంలో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎమ్మెల్యే కనకయ్య ఆరోపించారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటా ప్రకారం యూరియా కేటాయించకపోవడంతోనే సమస్య వచ్చిందని గుర్తు చేశారు. ఈ సమస్యపై తమ పార్టీ ఎంపీలు కేంద్రంపై పోరాటం చేశారని పేర్కొన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం రైతుల మేలు కోసమే పరితపిస్తుందని పునరుద్ఘాటించారు.

**అభివృద్ధి - ఎన్నికల లక్ష్యం:**

బయ్యారం మండలం అభివృద్ధికి తమ ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ఇప్పటికే మారుమూల పల్లెలకు రోడ్లు, బ్రిడ్జిలు, విద్యుత్ సబ్ స్టేషన్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



"కార్యకర్తలలో ఎవరికి టికెట్ ఇచ్చినా, మన పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పని చేయాలి. ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బయ్యారం మండలంలోని మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి" అని కార్యకర్తలకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లక్ష్యం నెరవేరేందుకు ప్రతి కార్యకర్త అకుంఠిత దీక్షతో పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మండల సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి బానోత్ రాము, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, నాయకులు సనప సోమేష్, కారం భాస్కర్, వీరా రెడ్డి, రవి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

- **జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

**ములుగు అక్టోబర్ 06.( డి డి 9 వార్త)**

ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్,

సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు.

ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జెడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వాలు రిటర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓ. లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.







# పోడు రైతులు అటవీ శాఖ అధికారుల మధ్య వాగ్వాదం

**ఏటూర్ నాగారం అక్టోబర్ 06 (డి డి 9 వార్త)**

మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో సోమవారం అటవీ శాఖ అధికారులు పోడు భూములలో తుమ్మ చెట్లు తీసుకొని వచ్చి నాటే ప్రయత్నం చేయడం తో స్థానిక పోడు భూముల రైతులు అటవీ శాఖ అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేస్తు జాతీయ ప్రధాన రహదారి పై బైటాయించి ఆందోళన చేపట్టారూ స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేయడం తో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక అటవీ శాఖ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్. ప్రొబేషనరీ ఎస్ ఐ సూచిత్ర.పోలీస్ సిబ్బంది పోడు రైతులు కుంభపటి లక్మయ్య. తదితరులు పాల్గొన్నారు.



# ఐటీడీఏలో గిరిజనుల అర్జీల స్వీకరణ

- **పోడు పట్టాలు, గిరి వికాసం, పెన్షన్లపై ఎక్కువగా దరఖాస్తులు**
- **ఎన్నికల కోడ్ దృష్ట్యా సమస్యల పరిష్కారానికి తాత్కాలిక విరామం: ఏపీఓ డేవిడ్ రాజ్**

**భద్రాచలం, అక్టోబర్ 06, (డిడి9 వార్త):**

ఐటీడీఏ కార్యాలయంలో వివిధ సమస్యలపై గిరిజనుల నుంచి సోమవారం దరఖాస్తులను స్వీకరించినట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ తెలిపారు.

సాధారణంగా గిరిజన దర్బార్‌లో భాగంగా ప్రాజెక్ట్ అధికారి (పీఓ) అర్జీలు స్వీకరించాల్సి ఉండగా, సోమవారం పీఓ బి. రాహుల్ అధికారిక పనులపై అందుబాటులో లేకపోవడంతో, ఏపీఓ డేవిడ్ రాజ్ తన ఛాంబర్‌లో యూనిట్ అధికారుల సమక్షంలో వీటిని స్వీకరించారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల మోడల్ కోడ్ అమలులో ఉన్నందున, గిరిజనుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

**అత్యధికంగా ఈ సమస్యలపైనే అర్జీలు**

ఈరోజు జరిగిన అర్జీల స్వీకరణలో పోడు భూముల పట్టాల కొరకు, పట్టాలను ఆన్‌లైన్ చేయించుకోవడం కొరకు గిరిజనులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు సమర్పించారు. వీటితో పాటు గిరి



వికాసం పథకం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోర్లు, మోటార్ల కొరకు; స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం కొరకు; భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారు.

అలాగే, మారుమూల ప్రాంతాల్లో వ్యవసాయానికి బోర్లు, మోటార్లు, గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు సరఫరా, సోలార్ విద్యుత్ సరఫరా, కొత్తగా మత్స్య సొసైటీల ఏర్పాటు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్ల మంజూరు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సహాయం, ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇప్పించుట కొరకు కూడా గిరిజనులు విన్నవించారు.

**కోడ్ ముగిశాక పరిష్కారం**

గిరిజనుల నుంచి స్వీకరించిన అన్ని దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో, ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని ఏపీఓ డేవిడ్ రాజ్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల మోడల్ కోడ్ అమలులో ఉన్నందున, కోడ్ ముగిసిన వెంటనే వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో ఏపీఓ పవర్ వేణు, కొండరెడ్ల విభాగం అధికారి రాజారావు, డీటీఆర్ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యకల్యాణం నిర్వహిస్తున్న వైదిక సిబ్బంది

- **ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య**

**భద్రాచలం, అక్టోబరు 06 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు సోమవారం ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలతో అలంకరించిన స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్య కల్యాణ మండపంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.





# రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను నిండా ముంచింది

- **రేవంత్ సర్కార్ పై తీవ్ర విమర్శలు చేసిన జాగృతి నలమాస శ్రీకాంత్ గౌడ్**

**హైదరాబాద్, అక్టోబర్ 6 (DD9 వార్త):**




రైతుల పక్షాన ఉన్నామని గొప్పలు చెప్పే రేవంత్ సర్కార్ రైతులను నిండా ముంచుతోందని జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రైతులను గోస పెట్టడం మొదలైందని ఆయన ఆరోపించారు. "రుణమాఫీ, రైతు భరోసా, వరికి రూ.500 మద్దతు ధర, యూరియా వంటి అంశాల్లో ప్రభుత్వం రైతులకు ఎలాంటి న్యాయం చేయడం లేదు. రేవంత్ సర్కార్ వచ్చాక రైతుల జీవితాలు గందరగోళంగా మారాయి. అప్పుల పాలవుతున్న సంఘటనలు, ఆత్మహత్యలు పెరిగిపోయాయి. పంట నష్టపోయిన రైతులకు కనీసం పరిహారం కూడా అందించడం లేదు," అని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ అకాలవర్షాలతో పంట నష్టపోతే ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మాత్రం మాట తప్పిందని ఆయన విమర్శించారు. వ్యవసాయ శాఖ సర్వే ప్రకారం సెప్టెంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 2.36 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించిందని, వాటిలో కామారెడ్డి జిల్లాలో లక్ష ఎకరాలు, నిజామాబాద్‌లో 50 వేల ఎకరాలు, మెదక్‌లో 31 వేల ఎకరాలు, ఆదిలాబాద్‌లో 20 వేల ఎకరాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది ఏప్రిల్-మే నెలల్లో కూడా 52 వేల ఎకరాలు పంట నష్టపోయినట్లు గుర్తించినట్లు వివరించారు. "మొత్తం 2.86 లక్షల ఎకరాలకు రూ.10 వేల చొప్పున రూ.287 కోట్లు పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు పైసా కూడా రైతుల ఖాతాలో జమ కాలేదు. ఇది రైతులను తీవ్రంగా వంచించటమే. మే 28న పరిహారం చెల్లిస్తామంటూ నాటకం వేసి ఇప్పటి వరకు అమలు చేయలేదు," అని విమర్శించారు. అకాల వర్షాల కారణంగా రైతుల పరిస్థితి "మూలిగే నక్కపై తాటిపండు" లాగా తయారైందని ఆయన అన్నారు. "రెండు సీజన్లుగా రైతు భరోసా ఇవ్వలేదు, రుణమాఫీ పేరుతో వంచన చేశారు. కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం పంట నష్టపరిహారం సకాలంలో చెల్లించాలి. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో కలిసి



పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం," అని జాగృతి హెచ్చరించింది.

# గిరిజనుల అభివృద్ధి పట్ల సంతృప్తి



- **భద్రాచలం ఐటీడీఏ పనితీరు అభినందనీయం**
- **ఎకనామిక్ అఫైర్స్, న్యూఢిల్లీ కేంద్ర ప్రభావరీ అధికారి సల్మాన్ ఆరోగ్యరాజ్ ఐఏఎస్**

**భద్రాచలం, అక్టోబర్ 06 (డిడి9 వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు అభివృద్ధి దిశగా అడుగులు వేయడం పట్ల ఎకనామిక్ అఫైర్స్, న్యూఢిల్లీ కేంద్ర ప్రభావరీ అధికారి సల్మాన్ ఆరోగ్యరాజ్ ఐఏఎస్ సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన కుటుంబాలు, విద్యార్థులు, యువతకు కల్పిస్తున్న వివిధ సదుపాయాలు, సాంస్కృతిక అంశాలు, ఆచార వ్యవహారాలు పాటిస్తూ గిరిజనులు సాధిస్తున్న అభివృద్ధి ఫలితాలను పరిశీలించడానికి జిల్లాలోని గ్రామాలను తాను సందర్శించానని ఆయన తెలిపారు. గిరిజనులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వారి ద్వారానే అడిగి తెలుసుకున్నానని ఆయన పేర్కొన్నారు.సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ఠతో కలిసి ఆయన ఐటీడీఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి, సంక్షేమ పథకాలను పరిశీలించారు.

**భద్రాచలం మ్యూజియంపై ప్రశంసలు**

ఈ పరిశీలనలో భాగంగానే ట్రైబల్ మ్యూజియంను కూడా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి గ్రామీణ ప్రాంతాలలో గిరిజనులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వారికి సూచనలు ఇచ్చామని, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదాయ మార్గాలపై అంశాలను చర్చించామని తెలిపారు. నాయకపోడు గిరిజనుల సాంప్రదాయ బొమ్మల తయారీ కేంద్రం, వైద్య సేవలు, గిరిజన విద్యార్థులకు చదువుతో పాటు అందిస్తున్న సౌకర్యాలు, గిరిజన రైతులు ఏర్పాటుచేసిన వెదురు, మునగ చెట్ల పెంపకం ప్లాంటేషన్, చేపల చెరువులను ఆయన పరిశీలించారు.

భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు తెలిసే విధంగా మ్యూజియం రూపకల్పన చేసి, పాత తరం వస్తువులు, ఆభరణాలు, వారి జీవన విధానాల పెయింటింగ్ చిత్రాలను కళ్లకు కట్టినట్లుగా అమర్చడం చాలా బాగుందని అన్నారు. అందుకు ఐటీడీఏ పీవో బి. రాహుల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, గిరిజనుల జీవిత చరిత్ర, మ్యూజియంలోని ప్రతి కళాఖండాలను సందర్శకులకు తెలిసే విధంగా తెలుగులో బోర్డులు రాయించడం మరింత బాగుందని ప్రశంసించారు.

అనంతరం ఐఏఎస్ సల్మాన్ ఆరోగ్యరాజ్‌ను మ్యూజియంకు సంబంధించిన మెమెంటోను అందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్‌లు ,డిప్యూటీ కలెక్టర్లు మురళి, సాయి కృష్ణ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ట్రైబల్ మ్యూజియం అద్భుతం.

- **మేడారంలోనూ ఏర్పాటుకు సన్నాహాలు.**

**భద్రాచలం, అక్టోబర్ 06 (డి డి 9 వార్త)**

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లకు సంబంధించిన పెయింటింగ్‌లు, ఆభరణాలు, పాతకాలపు వస్తువులతో భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం చాలా అద్భుతంగా ఉందని ఏటూరునాగారం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి వసంతరావు అన్నారు. ఈ మ్యూజియం తరహాలోనే గిరిజన సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో సమ్మక్క సారక్క వన దేవతలు కొలువై ఉన్న మేడారంలో మ్యూజియం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన ప్రకటించారు.

సోమవారం నాడు ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా ఆదేశాల మేరకు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను వసంతరావు సందర్శించి పూర్తిస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంతరించిపోతున్న ఆదివాసి సాంస్కృతిక వైభవాన్ని నేటితరం గిరిజన యువతకు, విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా పాతకాలపు వస్తువులను సేకరించి మ్యూజియంలో పొందుపరచడం, వాటి చరిత్రను ప్రదర్శించడం చాలా బాగుందని ప్రశంసించారు. అలాగే పాతకాలపు ఇండ్లు, క్రీడా ప్రాంగణం వంటి అంశాలను కూడా ఇక్కడ రూపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ మ్యూజియంలోని అన్ని కళాఖండాలకు సంబంధించిన పూర్తిస్థాయి సమాచారాన్ని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజు ద్వారా తెలుసుకున్నామని వసంతరావు పేర్కొన్నారు. మ్యూజియమునకు సంబంధించిన పూర్తి నివేదికలు రూపొందించి, ఏటూరు నాగారం పీఓకు సమర్పించి, మేడారం సమ్మక్క సారక్క ప్రాంగణంలో ఏటూరు నాగారం మరియు ములుగు జిల్లాలకు సంబంధించిన పూర్తి ట్రైబల్ కల్చర్‌ను మ్యూజియంలో పొందుపరిచి, గిరిజన కల్చర్‌ను ఖండాతరాలకు వ్యాపించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటీడీఏ పరిపాలన అధికారి రాజ్ కుమార్, ఎస్ఓ సురేష్, ఏఈ ప్రసాద్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# పశువుల అక్రమ రవాణా

- **జింకలగూడెంలో 32 పశువులతో లారీ పట్టివేత**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 6 (డిడి 9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలోని జింకలగూడెం గ్రామం మరోసారి పశువుల అక్రమ రవాణాకు కేంద్రంగా మారింది. సోమవారం తెల్లవారుజామున సుమారు 3:30 గంటలకు అక్రమంగా తరలిస్తున్న 32 పశువులతో కూడిన లారీని బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు, ఎస్సై మేడ ప్రసాద్ ఆదేశాల మేరకు అదనపు ఎస్సై నాగభిక్షం బృందం జింకలగూడెం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ రవాణా బట్టబయలైంది. లారీలో 25 ఎద్దులు, 7 ఆవులు మొత్తం 32 పశువులను ఎలాంటి అనుమతులు లేకుండా హైదరాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో జింకలగూడెంకు చెందిన ఎస్.కె. ఇస్మాయిల్‌తో పాటు, లారీ డ్రైవర్, హైదరాబాద్ నివాసి జాకీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పశువులను స్వాధీనం చేసుకుని పాల్వంచలోని గోశాలకు తరలించారు.




ఈ పశువుల అక్రమ రవాణాలో కీలక నిందితుడిగా, లారీ యజమాని మరియు రిసీవర్ అయిన హైదరాబాద్ నివాసి ఖైజర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ టికెట్ ఆశిస్తున్నా

- **పార్టీ నాయకత్వం ఆశీర్వదిస్తే బరిలో ఉంటా...**
- **ముదురుకోళ్ల భిక్షపతి...**

**కన్నాయిగూడెం/ఏటూరునాగారం డిడి9వార్త:-**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.ఈ నేపథ్యంలో కన్నాయిగూడెం మండలంలో బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ముదురుకోళ్ల భిక్షపతి సర్పంచ్ బరిలో ఉన్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో సర్పంచ్ జనరల్ గా అవకాశం ఉండడంతో వివిధ పార్టీలలో ఉన్న నాయకులు వారి వారి సన్నాహకాలలో ఉన్నారు. ఈ సందర్భంగా బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన బిసి జెఏ సి నాయకుడు భిక్షపతి బరిలో ఉన్నట్లు తెలుస్తోంది , అధికార పార్టీ ప్రజాలకు చేసే విధానాలపై, మరియు ప్రజా సమస్యల గుర్చి, నిత్యం స్పందిస్తూ పార్టీ ని బలపరిచేలా ముందుకు వెలుతూ, మండలంలో సీనియర్ నాయకుడిగా ప్రజలకు సేవ చేస్తూ.. చురుకైన పాత్ర పోషిస్తు కాంగ్రెస్ పార్టీలో భిక్షపతికి పార్టీ టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తే సర్పంచ్ బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను ఎంతో



కృషి చేస్తానని, ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మమ్మల్ని ఆశీర్వదించి టికెట్ ఇస్తే ఇంకా బలంగా పార్టీ కోసం ప్రజల కోసం పనిచేస్తామని, తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు పరిమితులు ఖరారు

- **ఐడీఓసీ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారుల సమీక్ష**

**కొత్తగూడెంఅక్టోబర్ 06 (డిడి9 వార్త)**

జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో, ఎన్నికల ఖర్చు పరిమితులు మరియు వ్యయ పర్యవేక్షణపై జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి, డీపీఓ రాంబాబు సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు.





**ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఖర్చు పరిమితులు ఇలా ఉన్నాయి.**

**జెడ్పీటీసీ అభ్యర్థులు: రూ. 4 లక్షలు**

**ఎంపీటీసీ అభ్యర్థులు: రూ. 1.50 లక్షలు**

సర్పంచ్ అభ్యర్థులు (జనాభా ఆధారంగా) 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు: రూ. 2.50 లక్షలు (సర్పంచ్‌కు), రూ. 50,000 (వార్డు సభ్యుడికి).

5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు: రూ. 1.50 లక్షలు (సర్పంచ్‌కు), రూ. 30,000 (వార్డు సభ్యుడికి).(ఈ పరిమితులు 2011 జనాభా లెక్కల ప్రకారం వర్తిస్తాయి.)

**పార్టీల ఖర్చు కూడా అభ్యర్థి ఖాతాలోనే.**

డీపీఓ రాంబాబు మాట్లాడుతూ, అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని స్పష్టం చేశారు. ప్రచారంలో వినియోగించే వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులను కూడా అభ్యర్థులు తమ లెక్కలో చూపించాలని సూచించారు.

ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. వ్యయ పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరుపుతాయని అధికారులు హెచ్చరించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పీ సీఈఓ చంద్రశేఖర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమితి తరఫున అనుదీప్, సీపీఐ పార్టీ తరఫున శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ తరఫున నోముల రమేష్, సీపీఐ (ఎం) తరఫున సత్యనారాయణ, సీపీఐ (ఎంసీ) తరఫున గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా క్రిస్టియన్ పాస్టర్ అధ్యక్షునిగా పైడిపల్లి ఎలేషా

**మంగపేట,అక్టోబర్06(డిడి9వార్త)**

ములుగు జిల్లా క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో 400 మంది పాస్టర్స్ పాల్గొన్నారు ములుగు జిల్లా పాస్టర్స్ కమిటీ అధ్యక్షునిగా పైడిపల్లి ఎలేషాను ఎన్నుకోవడం జరిగింది ములుగు జిల్లాలో పది మందితో కమిటీ వేశారు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ ట్రెజరీ మిగతా సభ్యులతో కూడిన కమిటీ ఎన్నుకున్నారు నూతన కమిటీ ఉద్దేశించి అధ్యక్షుడు ఎల్లేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో అన్ని మండలాల్లో క్రైస్తవులకు అందుబాటులో ఉండి వారికి సంబంధించిన కమ్యూనిటీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తన మొదటి ప్రసంగంలో మాట్లాడడం జరిగింది.







## ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు ములుగు జిల్లా నాయకులు ఎట్టి జగదీష్ పరామర్శ

**మంగపేట,అక్టోబర్ 06(డిడి9 వార్త)**

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వచర్ల సంపత్ తండ్రి నర్సయ్య వృద్ధప్య సమస్యలతో మరణించిగ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా నాయకులు ఎట్టి జగదీష్‌వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను ప్రగాఢసానుభూతి తెలియజేసి నర్సయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, ఊరట్టం మాజీ సర్పంచ్ గొంది శ్రీధర్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్‌సీనియర్ నాయకురాలు పుర్రి స్వరూప, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామన్న, గోసుకుల రాంబాబు, గ్రామ కమిటి అధ్యక్షులు పీరీల నరేష్, గజ్జెల మహేష్, ఉషాలు, బడే సతీష్, గోపనబోయిన మహేందర్, పెండ్లి సంపత్, ఉద్యమారి సందీప్, తదితరులు పాల్గొన్నారు







# " కసాయి కొడుకు "

- నవమాసాలు కని పెంచిన తల్లిదండ్రులను గెంటేసి, రోడ్డుపై పడేసిన వైనం
- మద్యం మత్తులో తల్లిదండ్రులను కొట్టి, దుర్భాషలాడిన కుమారుడు
- రాత్రంతా రోడ్డుపైనే వృద్ధ దంపతులు

**భద్రాచలం, అక్టోబరు 8 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. కన్న కొడుకే మద్యం మత్తులో తనను కని పెంచిన వృద్ధ తల్లిదండ్రులను ఇంట్లోంచి బయటకు గెంటేసి, రోడ్డుపై పడేసి కొట్టిన దారుణం వెలుగు చూసింది. దిక్కుతోచని స్థితిలో ఆ వృద్ధ దంపతులు రాత్రంతా ఇంటి ముందు రోడ్డుపైనే ఉండాల్సి వచ్చింది. సుభాష్ నగర్ కాలనీలో సొంతింటిలో నివాసం ఉంటున్న వనచర్ల రాంబాబు, మంగాదేవి దంపతులు తమ కుమారుడు వెంకటేష్, కూతురుతో కలిసి ఉంటున్నారు. కాగా, కుమారుడు వెంకటేష్ కొంతకాలంగా మద్యానికి బానిసై తరచూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి వెంకటేష్ మద్యం మత్తులో తల్లిదండ్రులతో వాదనకు దిగాడు. ఘర్షణ తీవ్రం కావడంతో వారిద్దరినీ ఇంట్లో ఉండొద్దని బయటకు గెంటేశాడు. అంతేకాక, రోడ్డుపైనే వారిని కొట్టి, దుర్భాషలాడినట్లు తెలుస్తోంది.రాత్రంతాచలిలోవృద్ధదంపతులుఇంటిముందేఉండిపోయారు. ఉదయం సమయంలో ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు వారిని చేరదీసి ఆశ్రయం కల్పించే ప్రయత్నం చేశారు. అయితే, దీనిని చూసిన వెంకటేష్ మళ్లీ వారిపై దాడికి దిగి, తల్లిదండ్రులతో పాటు ఆశ్రయం ఇచ్చిన వారిని సైతం కొట్టేందుకు ప్రయత్నించాడు. కుమారుడి దాష్టీకం భరించలేని కూతురు ఈ విషయంపై వెంటనే పోలీసులను ఆశ్రయించింది. ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. కుమారుడు వెంకటేష్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.



# రామున్ని చూసి తరించిన ధన్యజీవి శబరి

- నేడు భద్రగిరిలో "శబరి స్మృతి యాత్ర "
- ఉత్సవానికి హాజరయ్యే గిరిజనుల కోసం ప్రత్యేక బస్సుల ఏర్పాటు

**భద్రాచలం, అక్టోబరు 06 ( డిడి 9 వార్త)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నేడు శబరి స్మృతి యాత్ర నిర్వహించనున్నారు. వాల్మీకి రామాయణంలో మాతంగ మహర్షి ఆశ్రమంలో పరిచారకగా మహర్షులకు సేవలందిస్తూ ఉంటుంది.

ఈసమయంలో సీతాన్వేషణలో భాగంగా ఆశ్రమంకు వచ్చిన రామలక్ష్మణులకు రుచికరమైన పండ్లు అందిస్తూ రాముని అనుగ్రహంతో ముక్తిని పొందిన మహాసాధ్విగా గిరిజనురాలైన శబరికి పేరుంది. ఆమెను స్మరిస్తూ ప్రతి ఏటా ఆశ్వయుజ పౌర్ణమి రోజున శబరి స్మృతి యాత్రను దేవస్థానం ఆధ్వర్యంలో 2019 నుంచి నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం దేవస్థానం ఆధ్వర్యంలో శబరి స్మృతి యాత్ర నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ స్మృతి యాత్రలో గిరిజనులను భాగస్వాములను చేసేందుకు భద్రాచలం, అశ్వారావుపేట, జూలూరుపాడు, ఏపీలోని కూనవరం, వీఆరపురం, చింతూరు మండలాల నుంచి దేవస్థానం తరపున బస్సులను ఏర్పాట చేసి గిరిజనులను ఉత్సవం కు హాజరుఅయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

**ఉత్సవం సాగేదిలా....**

మంగళవారం ఉదయం గిరిజనులు తెచ్చిన పలు రకాల ఫలాలు, పూలతో రామచంద్రమూర్తికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం భద్రగిరి ప్రదిక్షణ, కల్యాణోత్సవం, అనంతరం గిరిజనులు తీసుకొచ్చిన ఫలాలతో అర్చన, మంత్రపుష్పంతో శబరి స్మృతి యాత్ర నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాన్ని 2013 అక్టోబరు 18న అప్పటి స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ వినోద్కుమార్ అగర్వాల్ ప్రారంభించారు. అప్పటి నుంచి గత 12 ఏళ్లుగా దేవస్థానం వారు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు.




గిరిజనుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆలయ కార్య నిర్వహణ అధికారి దామోదర్ రావు

**భద్రాచలం చేరుకుంటున్న గిరిజనులు**

సోమవారం గిరిజనులు తీసుకొచ్చేందుకు దేవస్థానం ఈవో కె.దామోదర్రావు ప్రత్యేక బస్సులను భద్రాచలం నుంచి వాజేడు, వెంకటాపురం, కూనవరం, వీఆరురం, అశ్వారావుపేట, జూలూరుపాడులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను పంపారు. ఆ బస్సుల్లో గిరిజనులు సాయంత్రంకు భద్రాచలం చేరుకున్నరు. వీరికి దేవస్థానం ప్రత్యేక వసతి, భోజన, అల్పాహారం సౌకర్యాం ఏర్పాటు చేసింది. అలాగే మంగళవారం ఉత్సవం అనంతరం అన్నదానం చేసి మళ్లీ వారిని వారి గ్రామాల్లో దింపేందుకు ఆర్టీసీ బస్సుల్లో పంపనున్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించిన తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర.......

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయి.

**తాడ్వాయి అక్టోబర్ 06 (డీడీ9 వార్త):-**

తాడ్వాయి మండల కేంద్రంలో ప్రజప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పరిశీలించిన తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రి సీతక్క చొరవతో నిరుపేదలకు 500000 విలువ గల ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు అయ్యాయని ఎంత తొందరగా కట్టుకుంటే అంతే త్వరగా బిల్లులు వస్తాయని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల అధికారంలో ఉన్నప్పుడు అమలు కానీ హామీలు ఇచ్చి పేదలను పట్టించుకున్న దాఖలు లేవు డబుల్ బెడ్రూం ఇండ్ల ఆశ చూపి పేదవాళ్ళకు ఇస్తానని చెప్పి మాట తప్పిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి , యువజన నాయకులు తుమ్మల మల్లేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల స్వీకరణ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 6(డిడి 9 వార్త):**

సోమవారం చందానగర్ మున్సిపల్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 8 పిర్యాదులను అధికారులు స్వీకరించారు ఇందులో టౌన్ ప్లానింగ్ - 1,ఇంజనీరింగ్ - 6,రెవిన్యూ - 1, డిప్యూటీ కమిషనర్ ఇన్‌చార్జ్ సురేష్ సమస్యలను త్వరిత గతిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంసీ క్రిష్ణ, ఎఎంఓహెచ్ డా. కె.ఎస్. రవి, ఇంజనీరింగ్ విభాగం నుండి శ్రీదేవి, ఎంటమాలజీ విభాగం నుండి ఆర్. చిన్న, యూబీడీ విభాగం నుండి సమీర, ఎలక్ట్రికల్ విభాగం నుండి లక్ష్మి ప్రియా హాజరయ్యారు



ప్రమాద బాధితుడికి అండగా ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్

క్షతగాత్రుడిని ఎస్ ఐ తన వాహనంలో తక్షణమే ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు

కొత్తగూడెం అక్టోబర్ 06 (డిడి9 వార్త), అక్టోబర్ 6 (ప్రచురణార్థం): కొత్తగూడెం పట్టణంలో సోమవారం జరిగిన రోడ్డు ప్ర

# సాయంత్రమైనా ఐటీడీఏ ఎదుటే ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

- సగం జీతం వచ్చినా నోరుమూసుకొని పని చేయాలి
- రాష్ట్రమంతా పాత పద్ధతిలో జీతాలు చెల్లింపు -- భద్రాచలం ఐటీడీఏలో భారీ తగ్గింపు జీతాలు
- ద్వంద విధానాలతో గిరిజన కార్మికుల పొట్టకొట్టకండి కలెక్టర్ గెజిట్ ప్రకారం పాత జీతమే చెల్లించాలి.
- ఐటీడీఏ ఎదుట హాస్టల్ డైలీవేజ్ కార్మికుల మెరుపు ధర్నా
- రాత్రైనా ఇక్కడే ధర్నా చేస్తాం

**భద్రాచలం, అక్టోబరు 8 డిడి 9 వార్త**

గత 20 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోకుండా హాస్టల్ డైలీవేజ్ కార్మికుల జీతం తగ్గించి వేయడం పట్ల ఆగ్రహించిన కార్మికులు భద్రాచలం ఐటీడీఏ ఎదుట సోమవారం ఉదయం నుంచి మెరుపు ధర్నాకు దిగారు. ఏటూరునాగారం, ఉట్నూరు ఐటీడీఏలతో పాటు రాష్ట్రం మొత్తం పాత పద్ధతిలోనే జిల్లా కల్టెరు గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించినప్పటికీ భద్రాచలం ఐటీడీఏ పరిధిలో మాత్రం జీతాలు తగ్గించి కలెక్ట్ గెజిట్ను విస్మరించి కార్మికులు పొట్టగొట్టారరని డైలీవేజ్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ద్వంద విధానాలు అమలు చేస్తున్నారని దీని వల్ల జిల్లాలో ప్రతి కార్మికుడు నెలకు రూ.18 వేలు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 25 రోజులుగా సమ్మె చేస్తున్న వర్కర్ల జీతాలు తగ్గించి వేయడంతో ఆగ్రహించి సోమవారం ఉదయం నుంచి ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఐటీయు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి, బి. నాగేశ్వరారవులు మాట్లాడుతూ ఇతర జిల్లాల లాగానే భద్రాచలం ఐటీడీఏ పరిధిలో కార్మికులు కూడా పత పద్ధతిలోనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకే డిపార్టుమెంటులో పని చేస్తున్న కార్మికులకు రెండు రకాల

జీతాలు చెల్లించడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకపోయినా వచ్చే జీతం సగానికి సగం తగ్గించినా కార్మికులు నూరు మూసుకొని పని చేయాలని అధికారులు ప్రభుత్వం, చెప్పడం అన్యాయమని అన్నారు. డైలీవేజ్ ర్కర్లకు ఇతర ఐటీడీఏల్లో వేసినట్లు ఇక్కడ కూడా పాత జీతమే కలెక్టరు గెజిట్ ప్రకారం చెల్లించకుంటే ధర్నా యధావిధిగా రాత్రిపూట కొనసాగుతుందని పేర్కొన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు రూ.15,800 చెల్లించాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులతో డీడీ అశోక్కుమార్ చర్చించారు. తమ సమస్యల పరిష్కారం చేస్తే తప్ప తాము పోరాటం ఆపేది లేదని పేర్కొన్నారు. దీంతో సమస్యను ఐటీడీఏ పీవోతో చర్చిస్తామని చెప్పారు. ఉదయం ప్రారంభమైన ధర్నా సాయంత్రం దాటినా కొనసాగుతూనే ఉంది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు హీరాలాల్, కౌశల్య, మంగీలాల్, ముత్తయ్య, జలంధర్, స్వామి, మంగ, నర్సింహారావు, స్వరూప, తిరుపతమ్మ, జీవా, సమ్మక్కతో పాటు ఉమ్మడి జిల్లా వర్కర్లందరూ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్

- క్షతగాత్రుడిని ఎస్ ఐ తన వాహనంలో తక్షణమే ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు

**కొత్తగూడెం అక్టోబర్ 06 (డిడి9 వార్త), అక్టోబర్ 6 (ప్రచురణార్థం):**




కొత్తగూడెం పట్టణంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ తక్షణమే స్పందించి సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. సమయస్ఫూర్తితో ఆయన చూపిన చొరవతో బాధితుడికి సకాలంలో వైద్యం అందింది. వివరాల్లోకి వెళ్తే, సోమవారం సాయంత్రం బోడగుట్టకు చెందిన ఖలీల్ పాషా బస్టాండ్ ప్రాంతంలోని ఆర్టీసీ బంక్ వద్ద జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాదం జరిగిన అదే సమయంలో అటుగా వెళ్తున్న ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్.. ఖలీల్ పాషాను గమనించి తక్షణమే స్పందించి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఖలీల్ పాషాను తన వాహనంలో ఆస్పత్రికి తీసుకుని వెళ్లి అక్కడ ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రమాదం గురించి సమాచారం అందించారు. మానవత్వంతో స్పందించి, దగ్గరుండి క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించిన ఎస్సై ప్రవీణ్ కుమార్ సేవలను ఖలీల్ కుటుంబ సభ్యులతో పాటుగా ఘటన స్థలంలో ఉన్న ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ సమయస్ఫూర్తిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# బీజేపీ కి వ్యతిరేక వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతోనే స్థానిక ఎన్నికల లో పొత్తు

- రాజకీయ విధానానికి లోబడే స్థానిక ఎన్నికల పొత్తులు
- బలమైన స్థానాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ

**చర్ల, అక్టోబర్ 06 (డిడి 9 వార్త)**




చర్ల మండల కేంద్రంలో ఈరోజు జరిగిన సమావేశం లో బీజేపీ కి వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల్లో అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి,రేపాకుల శ్రీనివాస్ లు వెల్లడించారు. బి ఎస్ రామయ్య భవన్ లో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని, అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ బీసీ రిజర్వేషన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ తీర్పు వెల్లడైన సందర్భంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. బీజేపీని ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్తామని అన్నారు. బీజేపీ తో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని స్పష్టం చేశారు. చర్ల మండలం లో 13 సర్పంచ్, 8 ఎంపీటీసీస్థానాలు, జడ్పీటీసీ స్థానానికి పోటీ చేయాలని అనుకుంటున్నామని ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని, లేకుంటే తమకు బలం ఉన్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన తెలిపారు. పొత్తు ఉన్న లేకున్న సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని, పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోనున్నట్లు తెలియజేశారు. గతంలో సిపిఎం గెలిచిన స్తానిక సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆదర్శ గ్రామపంచాయతీల అవార్డులు కూడా పొందామని ఆయన తెలియజేశారు. సిపిఎం అభ్యర్థులు గెలిచిన చోట సుపరిపాలన గ్రామాభివృద్ధి లక్ష్యంగా పరిపాలన ఉంటుందని అది సిపిఎం గెలిచిన చోట నిరూపించామని ఆయన తెలియజేశారు. స్థానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారర. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, తాటి నాగమణి, పి.సమ్మక్క ,బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, శ్యామల చంద్రం, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- పొదెం వీరయ్య , ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు
- భద్రాచలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం.

**భద్రాచలం, అక్టోబర్ 6, (డీడీ 9 వార్త):**



సోమవారం భద్రాచలం లోని రెడ్డి సత్రం ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందుకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం అధికారం లేనప్పటి నుంచి ఎంతో కష్టపడిన కార్యకర్తలను విస్మరించవద్దని, వారిని గుర్తించాలని ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి జడ్పీటీసీ నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి పంపనున్నామని, అదేవిధంగా స్థానిక శాసనసభ్యుల సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని ఆయన తెలియజేశారు. శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈ రోజు భద్రాచలంలో నిర్వహించబడుతుందని తెలిపారు. నియోజకవర్గంలో నాయకులు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ కార్యదర్శులు నల్లపు దుర్గా ప్రసాద్, నాగ సీతారాములు, మోటుకూరి ధర్మారావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా గ్రంథాలయం అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవి కుమార్, పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు చింతిరాల సుధీర్, యడారి ప్రదీప్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, వీరమాచనేని వినీల్, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, బొల్లె డినర్జన్, సీనియర్ నాయకులు లంక శ్రీనివాసరావు, సరేళ్ళ నరేష్, ఏఎంసీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఇర్ప శాంత తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిందూ సమాజ ఐక్యత, దేశ శ్రేయస్సే లక్ష్యం

- **ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల' సందర్భంగా వెంకటాపురంలో " భారీ ర్యాలీ "**

**వెంకటాపురం (నూగురు), అక్టోబర్ 6 (డిడి 9 వార్త )**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వెంకటాపురంలో సోమవారం 'గణవేష్ ధారి' స్వయంసేవకుల భారీ ర్యాలీ కవాతు అట్టహాసంగా జరిగింది. దేశ శ్రేయస్సు, హిందూ సమాజ ఐక్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ వెంకటాపురం శాఖ ఆధ్వర్యంలో ఈ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, ప్రధాన రహదారి గుండా కొమరం భీమ్ సెంటర్ మీదుగా దుర్గా మాత సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం అక్కడి నుండి తిరిగి వెంకటేశ్వర దేవాలయానికి చేరుకుంది. ర్యాలీ మార్గంలో జై శ్రీరామ్, భారత్ మాతా కీ జై వంటి నినాదాలు మార్మోగాయి.

ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నాయకులు మాట్లాడుతూ, హిందూ సమాజం యొక్క ఐక్యత, సంఘటితమే దేశ శ్రేయస్సుకు మూలం అని ఉద్ఘాటించారు. "మనమంతా ఒకే జాతీయ జీవన స్రవంతిలో భాగమని గ్రహించినప్పుడే మన సంస్కృతి, దేశం బలోపేతం అవుతాయి" అని వారు తెలియజేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్క స్వయంసేవకుడికి, స్థానికులకు ఆర్ఎస్ఎస్ నాయకత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, స్వయంసేవకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



